క్లుప్తంగా

విద్యుత్ స్తంభం ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలోని వ్యవసాయ బోరుబావులకు సంబంధించి విరిగిన విద్యుత్ స్తంభం తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయి రైతులు ఎదుర్కొంటున్న సమస్య గురించి 'సాక్షి' దినపత్రికలో శనివారం 'సరఫరా నిలిచే.. సమస్య మొదలయే' కథనం ప్రచురితమైంది. అందుకు గాను విద్యుత్ సిబ్బంది స్పందించారు. సోమవారం విరిగిన స్తంభం తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'సాక్షి' దిన పత్రికకు రైతులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

న్యూట్రిషన్ కిట్ల పాట్లు



సిబ్బందితో వాగ్వాదం చేస్తున్న గర్భిణులు

శివ్వంపేట(నర్సాపూర్): న్యూట్రిషన్ కిట్ల కోసం గర్భిణులు ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రమైన శివ్వంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామని చెప్పడంతో వివిధ గ్రామాలకు చెందిన గర్భిణులు పీహెచ్‌సీకి వస్తే వారికి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయలేదు. ఆన్‌లైన్‌లో వారి వివరాలు నమోదు కాకపోవడంతో పాటు సైట్ ఓపెన్ కాలేదు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 50 మంది గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది. ఉదయం నుంచి పడిగాపులు పడాల్సి వచ్చిందని వారు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

చిన్నశంకరంపేట(మెదక్): ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేయనున్నట్లు ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పోచయ్యను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్టీయూ అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా నాయకులు సత్యనారాయణ, జబ్బార్, రతన్, శ్రీనివాస్‌గౌడ్, మండల కార్యదర్శి జహిరొద్దీన్, మహేశ్, మాధవి, భవాని, శివకుమార్ ఉన్నారు.

విద్యుత్ బకాయిలను చెల్లించాలి



పోచయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొల్చారం(నర్సాపూర్): విద్యుత్ బకాయిలను బిల్లులను రైతులు వెంటనే చెల్లించాలని మండల ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 6536 మంది వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఉన్నారని, ఇందుకుగాను ట్రాన్స్‌కోకు చెల్లించాల్సిన బకాయి మొత్తం రూ.69.87 ఉందన్నారు. రైతులు వ్యవసాయ బకాయి కింద రోజుకు 1 రూపాయి మాత్రమేనని చెల్లిస్తుందన్నారు. ఈ విషయాన్ని దృష్టి పెట్టుకొని రైతులు తమ బకాయిలను వెంటనే చెల్లించి సహకరించాలని కోరారు. చెల్లించపోతే పై అధికారుల ఆదేశానుసారం ట్రాన్స్ ఫార్మర్లను బంద్ చేయాల్సి వస్తుందన్నారు.

చట్టాలపై అవగాహన

తొగుట(దుబ్బాక): కేజీబీవీ విద్యార్థులకు తొగుట సీఐ కమలాకర్ అవగాహన కల్పించారు. పాఠశాల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి అధ్యక్షతన సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు. మహిళల రక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో షీటీం బృందం ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది రామచంద్రారెడ్డి, మహేశ్, శ్యామల, లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



చిన్నశంకరంపేటలో హోమం చేస్తున్న భక్తులు



చేగుంటలో ఉసిరిచెట్టు వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు



శివ్వంపేట ఉమామహేశ్వరస్వామి ఆలయంలో..



కొల్చారం(నర్సాపూర్): సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో కార్తీక మాసం చివరి సోమవారం ఎంపీటీసీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టు వద్ద మహిళలు దీపాలంకరణ చేసి, లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నిర్వాహకులు చంద్రమౌళి, పరంజ్యోతి పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో ..

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సోమేశ్వరాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు సంగమేశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దీపాలు వెలిగించారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో కొలువైన ఆలయాల్లో దీపోత్సవం నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో శివ్వంపేట ఉమామహేశ్వరస్వామి ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు స్వరూప రమేశ్‌గుప్తా దంపతులు, వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ, చాకరిమెట్ల ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, చండికాంబ ఆలయ అర్చకుడు శంకర్‌శర్మ, చండికశర్మ, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ ఉన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో కొలువైన గణపతి సహిత ఆంజనేయ స్వామి 14వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం గణపతి పూజ, ఆంజనేయ స్వామికి అభిషేకం, చందనం తమల పాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి వారు హాజరై పూజలు చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించారు.



చండికాంబ ఆలయం వద్ద దీపోత్సవం

ముగిసిన గ్రామ దేవతల ఉత్సవాలు



ఉత్సవాల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి, మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో 5 రోజుల నుంచి నిర్వహిస్తున్న గ్రామ దేవతల ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. సర్పంచ్ కీర్తనహన్మంత్‌రావు ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ఠతో పాటు గ్రామంలో కొలువైన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు సోమవారం గ్రామ దేవతలకు గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు మాధవారెడ్డి, అర్జున్, శ్రీశైలం, జైపాల్‌రెడ్డి, ముత్యాలు, వెంకటేశ్, సునందరెడ్డి, యాదిరెడ్డి, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు తన తండ్రి కుంట్ల మల్లయ్య జ్ఞాపకార్థం తన సొంత గ్రామమైన కమలాపూర్‌కు ఉచిత అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. నూతన అంబులెన్స్‌ను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత అంబులెన్స్ సేవలను గ్రామస్తుల కోసం అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. అత్యవసర సమయంలో ఈ అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మురళి, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీలు దత్తు, స్వప్నరాజేశ్, కోఆప్షన్ యాదుల్, మాజీ సర్పంచ్ రాములు, నాయకులు లక్ష్మాగౌడ్, పండరి, గణేశ్, రవీందర్, ఉప్పరి సాయిలు, విఠల్‌గౌడ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్‌లో ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న భూపాల్‌రెడ్డి

పాఠశాలలకు నీతి కథల పుస్తకాలు



పాఠశాలలకు పంపిణీ చేసిన నీతికథల పుస్తకాలు

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కథల పుస్తకాలు పంపిణీ చేసింది. పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థుల కోసం అడవిలో సువాసన, నక్క బహుమతి, ఎగిరి పోదామా పిల్లలు, నావలో ఊరు, బుడబుడ బుడబుడ, చిట్టిలుక, పక్షి పుస్తకాలను పాఠశాలలకు పంపించారు. పుస్తకాల ద్వారా బొమ్మలను చూపించి ఉపాధ్యాయులు నీతి కథలు బోధించనున్నారు. పాఠశాల లైబ్రరీలో వీటిని ఉంచి అవసరం మేరకు ఒకటి నుంచి మూడు తరగతుల వరకు బొమ్మలను చూపించి కథలు చెప్పనున్నట్లు ఎంఈఓ బుచ్యానాయక్ తెలిపారు. మండలంలోని కౌడిపల్లి, కన్నారం, కూకుట్లపల్లి, భుజిరంపేట, మనంతయపల్లితండా, వెల్మకన్న, దేవులపల్లి, కంచన్‌పల్లి, సలాబత్‌పూర్, రాయిలాపూర్, తునికి, నాగ్సాన్‌పల్లి, రాజిపేట, వెంకట్రావ్‌పేట, కొట్టాల తదితర పాఠశాలకు పుస్తకాలు వచ్చినట్లు చెప్పారు. త్వరలో అన్ని పాఠశాలలకు వస్తాయని ఎంఈఓ చెప్పారు.

జిల్లాను చార్‌మినార్ జోన్‌లో కలపాలి



పాపన్నపేట(మెదక్): తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థులు

నర్సాపూర్: మెదక్ జిల్లాను చార్‌మినార్ జోన్‌లో కలపాలని కోరుతూ విద్యార్థులు ఆర్డీఓ, తహసీల్దార్‌లకు సోమవారం వినతిపత్రాలు అందజేశారు. పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ కాలేజీకి చెందిన విద్యార్థులు ప్రసన్న, మహేందర్, మీనాక్షి, శ్రీలత, నందినిలతో పాటు సుమారు 50 మంది విద్యార్థులు తహసీల్దార్ కమలాద్రి, ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. మెదక్ జిల్లా చార్‌మినార్ జోన్‌కు సమీపంలో ఉండగా తమ దూరంలో ఉన్న సిరిసిల్ల జోన్‌లో కలిపారని వారు విచారం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జోన్‌లో కలిపినందున తమకు అనేక ఇబ్బందులు వస్తున్నాయని వారు వివరించారు. తమ ఇబ్బందులను పరిశీలించి మెదక్ జిల్లాను తమకు చేరువలో ఉన్న చార్‌మినార్ జోన్‌లో కలపాలని వారు కోరాలని కోరారు. తమ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని విద్యార్థులు కోరారు. విద్యార్థుల విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తహసీల్దార్ చెప్పారు.

పాపన్నపేట(మెదక్): మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని కోరుతూ పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం మండల తహసీల్దార్ లక్ష్మణ్‌బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. విద్యార్థులు సుధా, రోజా తదితరులున్నారు.

మారు మోగిన అయ్యప్ప నామస్మరణ



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాల ధారణ స్వాములకు మండల కాలం(41 రోజులు) పాటు నిత్య అన్నదానం, అల్పాహారం నిర్వహిస్తున్న దాత ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నాయకులు, నిర్వాహకులు ఎమ్మెల్సీని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవా గౌడ్, మహిపాల్‌రెడ్డి, యామిరెడ్డి, సాయాగౌడ్, శ్రీను నాయక్, ఎంపీటీసీ సిద్ధిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కొండా శ్రీను తదితరులు ఉన్నారు.

కన్యకాపరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాతకు సోమవారం మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అందంగా అలంకరించారు.భక్తులు 141 కళశాలతో అమ్మవారికి పూజ చేసి 108 రకాల హారతులు సమర్పించారు. ఇదిలా ఉంటే పట్టణానికి చెందిన రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు కార్తీకమాసం పురస్కరించుకొని సుమారు వెయ్యికిపైగా చిన్న పది పైసల నాణెలతో మహా శివలింగం రూపాన్ని చిత్రించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మహా శివలింగం రూపాన్ని చిత్రిస్తున్న రామకోటి రామరాజు

నిధుల దుర్వినియోగంపై ఆగ్రహం

- జెడ్పీటీసీ, ఎంపీడీఓ వాగ్వాదం
- వాడీవేడిగా మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ సబిత

చిన్నశంకరంపేట(మెదక్): మొక్కల సంరక్షణకు నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్‌ల నిర్వహణలో అక్రమాలు జరిగాయని నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నార్సింగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సబిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఏపీఓ రాజేశ్ ఉపాధిహామీ పథకం వివరాలు వెల్లడించారు. జెడ్పీటీసీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ట్రాక్టర్ల నిర్వహణలో చేతివాటం నిర్వహించారని ప్రశ్నించారు. దీనిపై సరైన సమాధానం సరైన తీరులో లేదని జెడ్పీటీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ ఆనందమేరి కల్పించుకొని ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోలేదని సమర్థించారు. దీంతో జెడ్పీటీసీ, ఎంపీడీఓ మధ్య వాగ్వావాదం చోటు చేసుకుంది. ఈ విషయంలో విచారణ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. మెడికల్ ఆఫీసర్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను వివరించారు. ఎంపీపీ సబిత మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏఎన్ఎం, ఆవ వర్కర్ల సేవలను పెంచాలన్నారు. వైస్ ఎంపీపీ సుజాత మాట్లాడుతూ.. ఆస్పత్రిలో జాండీస్ పరీక్షలు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నప్పటికీ జాండీస్‌ను గుర్తించే పరిస్థితి స్థానికంగా అందుబాటులో లేదని మెడికల్ ఆఫీసర్ చెప్పారు. వ్యవసాయ అధికారి యాదగిరి మాట్లాడుతూ.. రైతులకు ఇప్పటికే పీఎం కిసాన్ డబ్బులు ఖాతాల్లో జమచేశామన్నారు. రైతులు యాసంగి పంటకు సమయత్తం అవుతున్నారని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని జెడ్పీటీసీ కృష్ణారెడ్డి కోరారు. ఉప తహసీల్దార్ కౌశిక మాట్లాడుతూ.. నార్సింగి మండలంలో ప్రజలకు సరైన సమయంలో రేషన్ బియ్యం అందిస్తున్నామన్నారు. రేషన్ లబ్ధిదారులు బయోమెట్రిక్ చేసుకునేందుకు ఎలాంటి గడువులేదన్నారు. అవకాశం ఉన్న బయోమెట్రిక్ పూర్తి చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ట్రాన్స్‌కో ఏఈ స్వామి, వెటర్నరి డాక్టర్ జీవన్ ప్రతాప్, భగీరథ ఏఈ స్వప్న, ఐకేపీ ఏపీఎం అశోక్, ఎస్ఐ మోహినొద్దీన్, ఎంపీటీసీ సత్యనారాయణ, ఆకుల సుజాత, బండారు సంతోష, కోఆప్షన్ సభ్యులు ఇలియాస్ పాషా, సర్పంచ్‌లు అశోక్, మల్లేశం, మహేశ్వరి, సుజాత, భూలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడుతాం

గజ్వేల్: ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు గాడిపల్లి భాస్కర్, మాదాడి జశ్వంత్ రెడ్డి, టీకులపల్లి రాంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రిమ్మనగూడలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేవలం 28 రోజుల వ్యవధిలోనే బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 66,653 పైచిలుకు ఓట్లు వేసి బలమైన పార్టీగా నిలిపిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈటల సైతం ఇక్కడి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటారని పేర్కొన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు సింగం సత్తయ్య, సురేశ్‌గౌడ్, మల్లం రాజు, రామచంద్రారెడ్డి, సుభాష్‌చంద్రబోస్, రామచంద్రచారి, హైదర్‌ఎక్బాల్, మల్లేశం, గుమ్మడి శ్రీనివాస్, రాందాస్‌గౌడ్, అమృత రెడ్డి, మర్కుక్ రాంరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు వజ్జెపల్లి రాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలని కోరారు.

బెంచీల పంపిణీ

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని తిగుల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సికింద్రాబాద్‌కు చెందిన లింగ హరీశ్‌గాంధీ తన తండ్రి జ్ఞాపకార్థం బెంచీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సైదులు, సత్తయ్య, సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాలని కౌడిపల్లి మండలం తునికిలోని రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ (కృషి విజ్ఞాన కేంద్రం) శాస్త్రవేత్త శ్రీనివాస్, విద్యార్థులు, రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని రుస్తుంపేటలో గ్రామపటాన్ని వేసి రైతులకు ఆధునిక వ్యవసాయ సాగు పెద్దలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రతీ రైతు తమ పొలంలో పంటలు సాగు చేసే ముందు మట్టి నమూనాలను స్వీకరించి వ్యవసాయ శాస్త్రవేత్తలతో భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. భూసార పరీక్షల ఫలితాలకు అనుగుణంగా ఆ భూముల్లో అణువుగా ఉండే పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని సూచించారు. తరచూ పంట మార్పిడి చేయడంతో పాటు ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. ఆరుతడి పంటలతో తక్కువ పెట్టుబడి, నీటితో అధిక దిగుబడులు పొందాలన్నారు. నారు మళ్ల మొదల నుంచి పంట చేతికొచ్చే వరకు ఎప్పటికప్పుడు చీడపీడల నివారణతో పాటు కావాల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ భాస్కర్ రాజు, కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్, విద్యార్థులు కీర్తి తేజ, నాగ ప్రసన్న, చందా పల్లవి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రవాణా మంత్రిని కలిసిన మండల నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం గజ్వేల్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సంతోష్ పంతులు, ప్రభాకర్‌రెడ్డి సాయికుమార్‌గౌడ్, నవీన్, యాదగిరి, భాను తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోండి

మిరుదొడ్డి(దుబ్బాక): మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్ల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మాజీ ఎంపీటీసీ గొట్టం భైరయ్య కోరారు. సోమవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ.. అంతంత మాత్రమే ఉపాధి పొందే ఆటోడ్రైవర్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

పెద్దశంకరంపేట(మెదక్): ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు హర్షనీయమని బీజేపీ మండలాధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్టికల్ 370 రద్దు చేయడం అనేది కేంద్ర ప్రభుత్వం పరిధిలో తీసుకున్న నిర్ణయమని చెప్పడం, పార్లమెంట్ నిర్ణయాన్ని కొట్టివేయడం లేదని న్యాయమూర్తి జస్టిస్ చంద్రమాడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బెంచ్ తీర్పు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.